అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1


ఆదివారం 14 మే 2022



వేములకొండను మండలంగా ప్రకటించాలని ధర్నా



నవతెలంగాణ- వలిగొండరూరల్
వేములకొండను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నిరసన దీక్షలు శనివారం 295 రోజుకు చేరుకుంది. మండల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని అవకాశాలున్న వేములకొండ గ్రామంను వెంటనే మండలముగా ప్రకటించలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	43.5	24.8
సూర్యాపేట	42.5	32.1
యాదాద్రిభువనగిరి	43.3	31.0

రైతులకు తీరని తిప్పలు

- వేధిస్తున్న లారీల కొరత
- బస్తా 41కిలోల తూకం

నవతెలంగాణ-ఆలేరురూరల్
రైతులు ధాన్యం అమ్ముకునేందుకు అనేక తిప్పలు పడుతున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి నెలరోజులు కావస్తున్నా కొనుగోళ్లు వేగవంతం జరగడంలేదు. కొంతమంది రైతులు కోసిన వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారు . వాతావరణ మార్పుల వల్ల 15 రోజుల నుండి వర్షాలు అధికంగా పడడంతో పంటటార్పాలిన్లు లేక వర్షాలకు ధాన్యం తడిసి కొట్టుకుపోవడం జరిగింది. తడిసిన ధాన్యం మొలకెత్తింది. దీనికి తోడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత వేధిస్తున్నది.



ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ఏప్రిల్ 19న ఐకేపీ ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు 19 లారీల ధాన్యం లోడు చేశారు. ఇక్కడ మొత్తం 250 మంది రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యపు రాశులు పోసుకున్నారు. వంద మంది రైతులు ధాన్యం అమ్ముకున్నారు మిగతా 150 మంది రైతులు అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఒక బస్తాకు 40 కిలోలు తూకం వేయాల్సి ఉండగా 41 కిలో జోకుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తడిసిన ధాన్యాన్ని తీసుకోవాలని చెప్తున్నా ఇక్కడ మాత్రం తీసుకోవడం లేదు. రైతులు తడిసిన ధాన్యాన్ని ఎండబోసి ఇంటికి తీసుకెళ్తున్నారు. పది రోజుల క్రితం లారీలు రోజుకు ఒకటి లేదా రెండు వచ్చి దాన్ని తీసుకు వెళ్లేవి. కానీ ఇప్పుడు రెండు రోజులకు ఒకసారి లారీ రావడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు .మొత్తం మీద నాన్న తంటాలు పడి లారీ లోడు చేసి పంపిస్తే అక్కడ మిల్లర్లు లారీలను సీరియల్‌లో పెట్టి తూకం వస్తలేదని చెబుతున్నారు .మంచిగా తూకం వచ్చినా కూడా బి గ్రేడ్ వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు మిల్లర్లకు ముడుపులు ఇస్తే వెంటనే లారీ అన్‌లోడు చేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు.



లారీల కొరత నివారించాలి
రైతు వలిగొండ అబ్రహాం



నాకు మూడు ఎకరాలు ఉన్నది. వరి పంట మొత్తం వేశాను. సుమారు 100 బస్తాలు ధాన్యం తీసుకొచ్చి. కొనుగోలు కేంద్రంలో పోసి 30 రోజులు అయ్యింది. అయినప్పటికీ ధాన్యం తీసుకోవాలంటే లారీల కొరత అధికంగా ఉంది .20 రోజుల కిందట రోజుకు రెండు లారీలు వచ్చేవి. ఇప్పుడు మాత్రం రెండు రోజులకు ఒక లారీ కూడా రావడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి లారీలను అధికంగా పంపించాలి.

టార్పాలిన్లు లేవు
రైతు రామకృష్ణారెడ్డి ,గొలనుకొండ



15 రోజుల నుండి వర్షాలు అధికంగా పడడంతో టార్పాలిన్లు లేక నాన్న ఇబ్బందులు పడ్డాం. కొత్త టార్పాలిన్లు కొనుక్కున్నాం. గన్ని బ్యాగులు ఇవ్వమంటే పాత బొంతలు ఇచ్చారు. నా సీరియల్ నెంబర్ 64. ఇంకా 100 మంది రైతులు ఉన్నారు. పీఏసీఎస్ వారు కొత్త బార్దాన్ ఇవ్వాలి.ఇచ్చినట్లయితే ధాన్యం తడవకపోయేది.

ఉపాధికూలీలకు వేతనాలివ్వాలి



నవతెలంగాణ-మునగాల
ఉపాధిహామీ చట్టంలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.శనివారం బరాఖత్‌గూడెంలో ఉపాధిహామీ కూలీల పని ప్ర దేశాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు వారాలు గడుస్తున్నా నేటికీ కూలీ డబ్బులు వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు.ఈ చట్టం ప్రకారం వారం రోజుల్లో డబ్బు చెల్లించాలని చట్టం చెబుతుంటే అధికారులు మాత్రం స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.క్షేత్రస్థాయిలో చట్టం అమలులో అనేక లోపాలు ఉన్నాయని విమర్శించారు.డబ్బు పంపిణీ సమయంలో ప్లే స్లిప్ లేని కారణంగా అవినీతి జరిగే అవకాశం ఉందన్నారు.ఉపాధి పని ప్రదేశంలో సౌకర్యాలు అమలు చేయడంలో అధికారుల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు కిన్నెర వెంకన్న, కాంతారావు, ఉప్పలమ్మ, ఉపాధిహామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

అర్బన్ కాలనీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -భువనగిరి/భువనగిరిరూరల్
పట్టణంలోని అర్బన్ కాలనీకి సంబంధించిన రోడ్డు పనులను శనివారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ కాలనీకి వెళ్లేందుకు 30ఏండ్లుగా తీవ్ర ఇబ్బందులు పడేవారు. అర్బన్ కాలనీకి వెళ్లాలంటే రైల్వే గేట్ ప్రధాన సమస్య ఉండేదని అన్నారు. ఈ సమస్యను పరిష్కారానికి గాని భూసేకరణకు కోటీ 56 లక్షల రూపాయలను నిధులు మంజూరు చేసి భూ సేకరణ బాధితులకు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ ,జిట్టా వేణుగోపాల్ రెడ్డి, నాయకులు కుషాంగుల రాజు, మహేష్ పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మె యథాతథం



- మానవహారంతో సోనీకి నివాళు లర్పించి జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-నల్లగొండ
పంచాయితీ జూనియర్ ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు శనివారం కూడా సమ్మెను యథాతథంగా కొనసాగించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదుట జేపీఎస్‌లు మానవహారం నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న రంగాపురం పంచాయతీ కార్యదర్శి సోనీకి స్థానిక ఎన్జీ కళాశాల ఎదుట మానవహారం నిర్వహించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల ప్రొఫెషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణిస్తూ రెగ్యులర్ చేయాలని, చనిపోయిన పంచాయతి కార్యదర్శికి న్యాయం చేయాలని జేపిఎస్, ఒపిఎస్ లు కోరారు. ఓపియస్ లను జేపీఎస్ గా కన్వర్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు

ఆర్‌పీ అన్నెపర్తి రాణి అరాచకం

- ఫోన్‌లో సమభావన సభ్యురాలి భర్తతో దుర్భాషలాడిన మెప్మా రీసోర్స్‌పర్సన్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్
హలో...పొదుపు డబ్బులు కట్టవా.?...పొదుపు తీసుకున్నవు.. నీవు మనిషివైతే..అన్నం తింటోనివైతే రిసిప్ట్ తీసుకొచ్చి నాకు ఇచ్చి పొదుపు కట్టాలే..నేను శ్రీనిది అకౌంట్‌కు కొట్టినా అని పెద్ద ఆఫీసర్ లెక్క మాట్లాడుతున్నవ్ నీవు నాతో...ఏ నివ్వు మొత్తం తీసుకురా..రివర్స్ మొత్తం తీసుకురా...పొదుపు కట్టేలా.. కొడుకులు, ల..లు (లంజదాని కొడుకులూ, లంజలు) ఎవరైనా ఉంటే ఎవరికైనా శ్రీనిధి డబ్బులు ఇప్పియం..పొదుపు కట్టు నీవు.. ఆడకి పోదాంపా, కలెక్టర్ దగ్గర పిటిషన్ ఇస్తా... నేను సంతకం పెడతేనే డబ్బులు ఇచ్చిరు నీ మొకానికి... నీను ఇవ్వొద్దు అంటే ఇవ్వరు నీకు.. నీవు పొదుపు ఎందుకు కట్టడం లేదు అంటున్న..నీవు మనిషివా..అన్నం తింటున్నవా... చెప్పుకోపో ... రికార్డు చేసి చెప్పుకోపో.. రెండు నిమిషాలు పట్టదు నేను నీ మీద కేసు వేయాలంటే..పొదుపు కట్టని ముండాకొడుకువు ఎందుకు తీసుకుపోతవ్.. ఇలా అనేక అనకూడని మాటలతో దుర్భాషలాడిన ఆర్‌పీ రాణి.వివారాల్లోకేళ్తే...జిల్లా కేంద్రంలోని బాలాజీనగర్ ఎస్ఎల్ఎఫ్-2 పరిధిలో మొత్తం 20 సమభావన సంఘాలు ఉన్నాయి. ఇందులో కౌండిన్య సమభావన సంఘం ఒకటి... ఈ సంఘంలోని సభ్యురాలు చల్లా భవానికి 2023 మార్చిలో శ్రీనిధి ద్వారా రూ. లక్ష రుణం అందించారు. ఈ రుణం వాయిదా పద్ధతిలో నెలకు రూ. 5 వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. సభ్యురాలు తన వాయిదా రుణం ఏప్రిల్ మాసంలో 11 తేదీన రూ.5 వేలు, మే 4న రూ.5వేలు శ్రీనిధి ఖాతాల్లో జమచేసింది. ఈ రుణం విషయంలో సభ్యురాలి భర్తకు ఫోన్ చేసిన స్థానిక ఆర్‌పీ అన్నెపర్తి రాణి అతను చెప్పింది వినకుండా పైవిధంగా దుర్భాషలాడింది.

రూ. 2 వేలు లంచం ఇవ్వలేదని...
శ్రీ నిధి రుణాల మంజూరు ఆయా సంఘాల పనితీరుపై ఆధారపడి ఉంటుంది.గతంలో బ్యాంకు, శ్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన గ్రూపుల సభ్యులకు శ్రీనిధి ద్వారా వ్యక్తిగత రుణాలు అందిస్తారు. రుణాల మంజూరు ప్రక్రియను స్థానిక ఆర్‌పీలు పరిశీలిస్తారు. అయితే భవానికి రుణం మంజూరు చేసినప్పుడు అన్నెపర్తి రాణి రూ. 2 వేలు తనకు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు సభ్యురాలు తెలుపుతున్నది.దానికి తాను నిరాకరించడంతో వ్యక్తిగతంగా కక్షగట్టి తనకు సంబంధం లేని పొదుపు డబ్బులను ముందుకు తీసుకొచ్చి దుర్భాషలకు పాల్పడిందని వారు పేర్కొంటున్నారు.అంతే కాకుండా తన భర్తపై అట్రాసిటి కేసు పెడతానని బెదిరింపులకు పాల్పడుతున్నట్టు సభ్యులు తెలిపారు.అకారణంగా దుర్భాషలాడిన ఆర్‌పీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.నా ఒక్కదాని సమస్య కాదు ఇది ఆ గ్రూపులో ప్రతి ఒక్కర్ని ఇలానే ఆమె వేధిస్తూ డబ్బులు కడతారా లేదా మీపై ఎలాంటి కేసులైన పెడతానని బెదిరిస్తూ వస్తున్నది. వెంటనే ఆమె పై విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆ సభ్యురాలు కోరారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం
మెప్మా పీడీ -రమేశ్‌నాయక్
సభ్యురాలి భర్తతో ఆర్పీ దుర్భాషలాడిట్లు వాస్తవమే.ఆ ఫిర్యాదు మాకు అందింది.సంఘాల సభ్యుల పొదుపు సొమ్ము చెల్లింపు పూర్తిగా తమ వ్యక్తిగతం.పొదుపు రికవరికి ఆర్పీకి ఎలాంటి సంబందం లేదు.బెదిరింపులకు పాల్పడిన ఆమెపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

బీజేపీ ఎంపీ బ్రిజిభూషణ్‌శరత్‌సింగ్‌ను అరెస్టు చేయాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్
ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహిళా రేంజర్లపై లైంగికదాడికి పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజిభూషణ్ శరత్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని,ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం ప్లకార్డులు ధరించి నల్లకండువాలతో నిరసన తెలిపారు.ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్ ,కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడారు.దేశానికి ఎన్నో ప్రతిష్టాత్మకమైన బహుమతులు తెచ్చిపెట్టిన మహిళలపై లైంగిక దాడికి పాల్పడడం సిగ్గుచేటన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై లైంగికదాడులు పెరిగాయన్నారు.ప్రభుత్వం ప్రతిభావంతులైన మహిళలను ప్రోత్సహించటం మానివేసి వారికి ఎదురవుతున్న సమస్యలను కూడా పరిష్కరించలేకపోతుందని విమర్శించారు .ఇదే విధంగా వేధింపులు జరిగినట్టయితే భవిష్యత్‌లో వివిధ రంగాలలో ప్రతిభావంతులైన మహిళలు ఎవరు కూడా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించడానికి ముందుకు రావడానికి భయపడ్తారన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు జక్కుల రమేశ్, పొనుగుపాటి వాసుదేవరావు, సోమగాని కృష్ణ,చక్రాల స్టాలిన్, బంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-తిరుమలగిరి
రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన ఇంటర్మీడియట్ మరియు ఎస్సెస్సీ వార్షిక ఫలితాల్లో భాగంగా మండల ర్యాంకులు సాధించి సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులకు దాత సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఇమ్మడి సోమనర్సయ్యఉమారాణి దంపతుల పెండ్లిరోజు సందర్భంగా మండలంలోని పాఠశాల,కళాశాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లోని విద్యార్థినులు దొంగరి శృతి, నిమ్మనగోటి నందిని, కందిమల్ల అక్షిత, ఇంటర్ విద్యార్థినిలు వేముల హేమలత, కోల పూజ, ఉడుగు ప్రవళిక, కొమ్మనబోయిన ఉమ అదేవిధంగా శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలోని విద్యార్థిని దాసరి స్వాతిలను ఘనంగా సన్మానించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే కాకుండా ముందు ముందు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో కూడా ర్యాంకు తెచ్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, క్లబ్ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, గణేష్, ఉషారాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, రాఘవేంద్ర కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ నెల్లుట్లరాజు,మోడల్ స్కూల్ అధ్యాపకులు సోమసుందర్, సంజీవ్‌కుమార్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..



వీఓఏలపై వేధింపులు.. బెదిరింపులు ఆపాలి

ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి
వీఓఏలపై వేధింపులు , బెదిరింపులు ఆపాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న వీఓఏల నిరవధిక సమ్మె శనివారం 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీవోఏల న్యాయమైనా డిమాండ్ల కోసం నిరవదిక సమ్మె చేస్తూ ఉంటే కొంతమంది అధికారులు, ఏపిఎం, సీసీలు కావాలని సమ్మెని చీల్చటానికి వాళ్ల మధ్యన చిచ్చు పెడుతూ వాళ్లని బూతులు తిడుతూ కేసులు పెడతామని బెదిరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నారని తెలిపారు. వీవోఏలను తీసుకొని అడగడానికి సిసి, ఏపీఎం దగ్గరకి వెళితే కావాలని దాడికి దిగి బూతులు తిట్టారని, లేనిపోని కల్పితాలు సృష్టించి కేసులు పెడతామని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సమభావన సంఘం అధ్యక్షులు అందరూ సమ్మెకు సపోర్టుగా నిలిచి సంఘీభావం తెలపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే. సైదా బేగం, ఎస్‌కే. ఫర్హానా, నాంపల్లి రాజా రాణి, సంతోష, అలివేలు, సత్యం, బిక్షపమ్మ, వసుమతి, చంద్రకళ, కళమ్మ భవాని, తదితరులు పాల్గొన్నారు.



మార్పు మొదలైంది

- నెక్ట్స్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం
- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట
దేశంలోబీజేపీ తప్పుడు వాగ్దానాలకు ప్రజలు కొంతమేరకు అనుకూలంగా మారారని ,ప్రస్తుతం కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో మార్పు మొదలైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు . శనివారం కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపొందిన సందర్భంగా గుట్టలో ఆ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ మతపరంగా రాజకీయాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని కార్పొరేట్లకే అన్ని విధాలుగా సహాయం చేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని వివరించారు. కాంగ్రెస్ గెలుపుతో తెలంగాణలో మళ్లీ సంక్షేమ రాజ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు చీర శ్రీశైలం ,గంధ మల్ల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరే యాదగిరి ,నాయకులు బాలరాజు ముఖ్యర్ల మల్లేష్ ,బూడిది భాస్కర్ ,రామచందర్ ,ములుగు శ్రీరాములు, గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో ...
రైతులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-నూతనకల్
వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నమోదు చేయడంలో వహించిన నిర్లక్ష్యంతో పంటను విక్రయించే సమయంలో వరి ధాన్యాన్ని పండించిన రైతులు అనేక తిప్పలు గురవుతున్నారని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం అన్నారు.శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో వారు విలేకర్లతో మాట్లాడారు.మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని అనేక గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట నాటు వేసే సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించక పంట వివరాలను రైతులను స్వయంగా అడిగి తెలుసుకోకపోవడం వాళ్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఈ గ్రామంలో సగానికి పైగా రైతుల పంట నమోదులో తప్పులు ఉన్నాయని ఐదు ఎకరాల వరి సాగు చేసిన రైతుకు ఒక్క ఎకరం మాత్రమే సాగిచేసినట్టు అంతర్జాలంలో నమోదు చేశారని అనేకమంది రైతులు ఆరోపిస్తున్నారన్నారు. తన ఇష్టానుసారం రైతు వేదికలో కూర్చొని నమోదు చేయడం కారణంగా ఇటువంటి పొరపాట్లు జరిగాయని, వాటిని సరిదిద్దే అవకాశం ఉంటే సరిచేయాలని కోరుతూ విస్తరణ అధికారి దగ్గరికి వెళ్లి తన సమస్యను చెప్పితే మండల వ్యవసాయ అధికారి దగ్గరికి వెళ్లామంటున్నారు.మండల అధికారి దగ్గరికి వెళితే మళ్ళీ విస్తరణ అధికారికే వెళ్లి అడగండి నాకు సంబంధం లేదని అంటున్నారు. ఇలా అధికారులు ఒకరిపై ఒకరు నాకు సంబంధం లేదంటూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు.రైతువడ్లను ఆరబెట్టి సీరియల్ వచ్చి కాంటాలేసిన బస్తాలు వారం రోజులైనా కూడా తన పేరు మీద వరిపంట సాగు నమోదు చేయలేదన్న కారణంతోటే రైతును వారం రోజులుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు,కలెక్టర్లు కొనుగోలులో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారిస్తామని మాటలు చెప్పే తప్ప చేతలలో ఏమాత్రం చేయడం లేదన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే తెలంగాణ రైతుసంఘం తరపున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కొల్లు జనార్ధన్‌రెడ్డి, తొట్ల శ్రీరాములు,రామసాని మధుసూదన్‌రెడ్డి, కందాలనరేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

గుండెపోటుపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-మఠంపల్లి
మండలంలోని నాగార్జున సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం పరిశ్రమ ఆర్‌ఆర్ హెల్త్‌సెంటర్‌లో హార్ట్‌స్ట్రోక్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. సదస్సును పరిశ్రమ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్ ప్రారంభించారు. ఆకస్మికంగా గుండెపోటు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాక్టికల్‌గా చూపించారు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, గుండెపోటు రాకుండా నివారణాచర్యలపై రాష్ట్ర రెడ్‌క్రాస్‌సొసైటీ కోఆర్డినేటర్ రమణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కోటిరెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ విరిగి కోటేశ్వరి, బీజీఎం హెచ్‌ఆర్ సతీష్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ హెచ్‌ఆర్ దస్తగిరిరెడ్డి,పరిశ్రమ డాక్టర్ శ్రీహరిరావు,ఈశ్వర్‌చంద్ర,పరిశ్రమ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

భూమి అక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కడపర్తి రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 248లో రెండు ఎకరాల 38 గుంటల భూమిని కొనుగోలు చేసి 2005 నుండి నేటి వరకు కబ్జాలో ఉంటున్నట్లు బెల్లి రాజేశ్వరి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన వ్యవసాయ భూమికి ఆనుకొని ఉన్న చింతల సోమలింగం తన భూమిలో బాట ఇవ్వాలని తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు ఆమె వివరించారు. బాట ఇవ్వనందుకు వ్యవసాయ భూమిలోనే మమ్మల్ని కొట్టించాడని ఆరోపించారు. ఇదే విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి అక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

విలీన ప్రాంతాలభివృద్ధికి కృషి

- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి

నవతెలంగాణ-నల్లగొండ

విలీన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఏడవ వార్డు మారుతి నగర్‌లో కౌన్సిలర్ మారగొని భవాని గణేష్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన ప్రాంతాలు పట్టణానికి దూరంగా ఉండటం వల్ల నీటి సౌకర్యం లేదని త్వరలోనే నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అంతేకాకుండా డ్రైయిన్ నిర్మాణ పనులు చేపిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే అమృత పథకం 2.0 కింద విలీన ప్రాంతాలలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పనులను పూర్తి చేపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ వెంకన్న, ఎఈ రవీందర్, దిలీప్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హలో మిత్రమా.. నెక్స్ట్ ఏం చేద్దాం..?

- ఫోన్ సంభాషణలో జేపీఎస్‌లు
- 173 జేపీఎస్‌లు, 33 ఓపిఎస్‌లు విధుల్లోకి
- గడువుపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

హలో మిత్రమా.. నెక్స్ట్ ఏం చేద్దాం..? ఉద్యమమా.. ఉద్యోగమా అంటూ జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు వివిధ జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న తమ స్నేహితులు, బంధువులతో ఫోన్ చేసి మాటల్లో అలా మునిగిపోయారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న జేపీఎస్, ఓపీఎస్‌లు శనివారం మధ్యాహ్నం 12 గంటలలోగా ఉద్యోగాలలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో అత్యవసరంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశాలను జారీ చేశారు. విధుల్లో హాజరు కాని వారి స్థానంలో తాత్కాలికంగా 15 వేల నెల వేతనంతో కొత్త జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటగా మధ్యాహ్నం వరకే గడువును విధించిన ప్రభుత్వం మరోసారి సాయంత్రం వరకు గడువును పొడిగించింది. విధులకు హాజరుకావాలని ఆదేశించింది. అయితే నల్లగొండ జిల్లాలో జెపిఎస్‌లు 648 మంది ఉండగా 173 మంది విధుల్లో చేరారు. ఓపీఎస్‌లు 82 మంది ఉండగా 33 మంది విధుల్లో చేరినట్లు అధికారులు పేర్కొన్నారు. నెక్స్ట్ ఏం చేయాలా అని విధుల్లో చేరని పంచాయతీ కార్యదర్శులు సమాలోచనలో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం జేపీఎస్‌లపై కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. కాగా సాయంత్రం 5 గంటల వరకే గడువును విధించిన ప్రభుత్వం గడువు ముగిసిపోయినప్పటికీ ఎలాంటి ఆదేశాలు మాత్రం జారీ చేయలేదని సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు.

ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

- మిల్లర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పీఏసీఎస్, ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు ద్వారా మిల్లర్లకు దిగుమతి అవుతున్న వరి ధాన్యాన్ని వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మిల్లర్ల యజమానులకు ఆదేశించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ నాగేశ్వరరావుతో కలిసి నార్కట్‌పల్లి చిట్యాల మండలాల మిల్లర్ల యజమానులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు 100శాతం టార్గెట్ అయిపోయినప్పటికీ కూడా 150 శాతం వరి దిగుమతిని చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు 100 శాతం దించుకున్న మిల్లర్లు అందరూ కూడా మళ్లీ 100 శాతం వరిని దించుకోవాలని ఆదేశించారు. లేని పక్షంలో మిల్లర్లపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రతిరోజు 200 నుంచి 800 లారీల తోటి వరి ధాన్యం సెంటర్‌ల నుంచి మిల్లర్లకి ఎగుమతి జరుగుతున్నది, 55,118 రైతుల నుంచి 45,0132 ఎంటీఎస్ వరి ధాన్యమును కొనుగోలు జరుగుతుందన్నారు. అదేవిధంగా పీపీసీ కేంద్రాల బాధ్యులు తక్కువగా ఉన్నటువంటి మిల్లులకు కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని తరలించవలసిందిగా ఆదేశించారు. జిల్లాలో వివిధ ఖాళీగా ఉన్న గోడామ్స్ గుర్తించి ధాన్యం నిలువ చేయాలన్నారు. వర్షం వచ్చే సూచనలు ఉండటం వల్ల కొనుగోలు కేంద్రాల బాధ్యులు రైతులకు వరి ధ్యానం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఏపిఎంలు, సూపర్వైజర్లు ఆఫీసర్లు విధిగా సెంటర్లు విసిట్ చేయాలన్నారు.



మండువేసవిలో నిండుతున్న మూసీ

- 640.25 అడుగులకు చేరిన నీటిమట్టం

నవతెలంగాణ-కేతపల్లి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టు అయినా మూసి రిజర్వాయర్ మండు వేసవిలోనూ నిండుతుండడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత యాసంగి సీజన్ మార్చి నెల చివరి తడి వరకు నీళ్లు వదలడంతో నీటిమట్టం 617 అడుగులకు పడిపోయింది. మూసి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 640.25 అడుగులకు చేరింది. ప్రాజెక్టు నీటి పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.27 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలకు క్రమేన నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుంది. ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతుండడంతో రైతులు వానాకాల సీజన్ పంటల సాగుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజు పెరుగుతుండడంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజినీర్‌లు ఉదయ్ కుమార్, మమతలు చెప్పారు.



యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూర్

యుద్ధ ప్రాతిపాదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూర్ మార్కెట్‌కు వచ్చిన వరి ధాన్యంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజుల నుండి రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వడిగాపులు కాస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలోరైతులకు మంచినీరు, కరెంటు వంటి సదుపాయాలనుకల్పించాలన్నారు. మిల్లర్లు బస్తాకు రెండు కేజీలు కొర్రీలు పెట్టి కట్ చేస్తున్నారని చెప్పారు. లారీలు రాకపోవడం వలన కాంట వేసిన ధాన్యం బస్తాలు ట్రాన్స్‌ఫోర్ట్ చేయడానికి లారీలు రాకపోవడం వలన బస్తాలు తడుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టం కలగకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. చండూర్ మార్కెట్ యార్డ్ లో ఉన్న వరి ధాన్యమును లారీల కొరత లేకుండా వెంటనే ధాన్యము తరలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఎల్లప్పుడూ సీపీఐ(ఎం) అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చండూర్ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, చిట్టి మల్ల లింగయ్య, కొత్తపల్లి నరసిం హ, వివిధ గ్రామాల రైతులు ఎం మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, సిహెచ్ లక్ష్మయ్య, దోటి ఆంజనేయులు, బి.రామస్వామి, కే .యాదయ్య, పిఎ సి ఎస్ సీఈఓ, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పని వేతనం పెంచాలి

నవతెలంగాణ-చిట్యాల



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఉపాధి పని వేతనం రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ సర్వే సందర్భంగా శనివారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో తప్పనిసరిగా ఉపాధి పని ప్రదేశంలో తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో సూచించిన విధంగా పని ప్రాంతాలలో వసతుల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం కనిపిస్తుందని చెప్పారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీరు అందుబాటులో ఉండాలని, గడ్డపారలు, పలుగులను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. గ్రామంలో పనిచేసిన కూలీలకు గత 6 వారాల నుండి వేతనాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసిన కూలీలకు నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా ఉంటే వారి జీవనం కొనసాగేది ఎట్లా అని ప్రశ్నించారు. గత సంవత్సరం చేపల చెరువులో పనిచేసిన కూలీలకు వేతనాలు రాలేదని తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు పూటలా హాజరు వెయ్యాలనే పద్ధతిని ఎత్తివేయాలని, ప్రతి కూలికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరూరి శ్రీనివాస్, పంది నరేష్, అరూరి శంబయ్య, అరూరి నరసింహ, నాతి వెంకట్రామయ్య, ఏడుకొండల బసవయ్య, అండాలు, పద్మ యాదమ్మ, సుశీల, శంకరమ్మ, పార్వతమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

18న తెలంగాణ ఎడ్ సెట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ ఎడ్ సెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌ను ఈనెల 18 వ తేదీన నిర్వహించనున్నట్లు ఎడ్ సెట్ చైర్మెన్ ఆచార్య గోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 31,725 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల 18 వ తేదీన మూడు సెషనల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మొదటి సెషన్ ఉదయం 9:00 నుండి 11 గంటల వరకు, రెండవ సెషన్ 12:30 నుండి 2:30 వరకు, మూడవ సెషన్ సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 49 సెంటర్లలో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సైతం కర్నూలు, విజయవాడ నగరాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్సైట్‌లో డౌన్లోడ్ చేసుకోవలసిందిగా సూచించారు. అదేవిధంగా అభ్యర్థులు 90 నిమిషాల ముందుగానే హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తూ పరీక్షకు హాజరు కావలసిందిగా తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో థర్మల్ స్క్రీనింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన రవీందర్

నకిరేకల్: మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కేంద్రాలలో తూకాలైన ధాన్యం బస్తాలను లారీల కొరతతో కేంద్రాలలోనే బస్తాలు నిలువ ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 41 కిలోల బస్తాకు కేవలం 39 కిలోలకే తక్ పట్టి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 41 కిలోల బస్తా బరువుకు ఒక కేజీ మాత్రమే తరుగు తీసివేసి 40 కిలోలకు తక్ పట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మంగలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సందినేని వెంకటేశ్వరరావు, సుమన్‌రావు, ఎండీ. యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

బాలికల కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హాలియా



హాలియా పట్టణ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికల కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి కోరె రమేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాగార్జునసాగర్ డీవిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ డివిజన్ పరిధిలోని 6 మండలాలో వున్న గిరిజన, బీసీ, ఎస్సీ గ్రామిణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువుల కోసం నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఇతర దూర ప్రాంతాలకు వెళ్లి హాస్టల్లో ఉండి చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని బాలికల కోసం ప్రత్యేకంగా హాస్టల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పందించి హలియ పట్టణ కేంద్రంలో తక్షణం కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు జగదీష్, అనుముల మండల కమిటీ సభ్యులు షేక్ జానీ, ఆలేటి చందు, కడారి నాగరాజ్, హరికృష్ణ, సంపత్, భీమా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో నల్లగొండ చౌరస్తాలో బాణ సంచాలతో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే నార్కట్‌పల్లి సంబరాలు మేరిసి పోయాయి. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు జెర్రీ పోతుల భరత్ గౌడ్, సీనియర్ నాయకులు, యనాల రాం రెడ్డి, వేముల నర్సింహ, పల్లె నరేందర్ రెడ్డి, మామిడి సుధాకర్‌రెడ్డి, పన్నాల యాదిరెడ్డి, మేడి శ్రీనివాసులు దోసపాటి కోటయ్య, చిక్కుల శివ, సూర ఆంజనేయులు, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు శ్రీపతి గణేష్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ పులిజాల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ, ఎస్సి సెల్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, జాంగిర్, ముంతాజ్, ఇబ్రహీం, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్టకోటయ్య, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, నాంపల్లి నరసింహ, బచ్చన్న గూడెం నరసింహ, చర్లపల్లి గౌతమ్, పగిళ్ల శివ, నరేష్, నగేష్, నాగరాజు, బండమీది అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో సంబరాలు

కర్ణాటక ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలోని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో శనివారం బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి ఇంతియాజు, కౌన్సిలర్ బొజ్జ శంకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు, కత్తుల కోటి, పాదూరి శ్రీనివాసరెడ్డి, మామిడి కార్తీక్, నాగేశ్వర్‌రావు, పాదం అనిల్ కుమార్, ముజీబ్ గౌస్, వెంకటేశ్వర రావు, యమా మురళి, గోపాల్, జూలకంటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేతపల్లి : కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధిక స్థానాలలో గెలిపించడం పట్ల టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మైనారిటీ విభాగం, కేతపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ.యూసఫ్ జానీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ జోడో యాత్ర ఫలితం అని, ఈ విజయం రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలకు దక్కుతుందని అన్నారు. రేపు జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో కూడా ఇలాంటి ఫలితమే వస్తుందని, దీనికి ప్రజలు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉన్నారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.

చిట్యాలటౌన్ : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందున చిట్యాల పట్టణంలో కనకదుర్గ సెంటర్ వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోకల యేసు రత్నం, బోడా శ్రీను, పాల శివ, జంపాల వెంకన్న, ముప్పా ముత్తిరెడ్డి, ఎస్‌కే.ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

పెద్దవూర : కర్ణాటక రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించి ప్రభుత్వ ఏర్పాటు కంటే అత్యధిక స్థానాలలో గెలిచినందుకు గాను మండల కేంద్రంలో నాగార్జున సాగర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, ఎంపీటీసీ కత్తి మహాలక్ష్మి ముత్యాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కిలారి మురళికృష్ణ యాదవ్, ఎస్సి సెల్ అధ్యక్షులు దండు బిక్షం, యూత్ నాయకులు సల్ల హన్మంతరెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్‌రెడ్డి, కోట అంజి, పద్మారెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, పగడాలనాగరాజు సాగర్, గోవిందరెడ్డి, కాటేపల్లి రవి, తొడిమ సుధాకర్‌రెడ్డి, లింగయ్య, రవినాయక్, దారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాటేపల్లి వెంకటయ్య, ఊరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకునేందుకు మతతత్వ బీజెపి, బజరంగ్ దళ్ ఎన్ని శక్తులు ఎదురొడ్డిన, కాంగ్రెస్ విజయాన్ని ఆపలేకపోయిందని కాంగ్రెస్ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, ఎంపీపీ కొండూరు భవాని పవన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఒంటరిగా ప్రభుత్వాన్నీ చే పడుతున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వానికి ఒక చెంపపెట్టుల ఉందని వారన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూ లమాలవేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. చింతపల్లి మండలంలోని ఉమ్మాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ కేశగోని సత్తయ్య ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. అనంతరం సత్తయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అల్వాల నరసింహ, వార్డు సభ్యులు సిస్టవాడ ముత్యాలు, రొక్కం మహేందర్, పానగంటి రమేష్, అల్వాల మల్లేష్, కేశగోని రవి. ముద్దం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : దేశంలోని పేదలను అనగదొక్కుతూ ఇబ్బందులకు గురిచేసే బీజేపీకి కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి ప్రజలు గుణపాఠం చెప్పారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. కర్ణాటకలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకున్న సందర్భంగా కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక మెయిన్ సెంటర్లో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకటనర్సయ్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, రాచకొండ లింగయ్య, యాస కర్ణాయర్ రెడ్డి, ఎంపీటీసీ గోలిప్రభాకర్, బొప్పని యాదగిరి, కొమ్ముయాదయ్య పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, వంటెపాక వెంకన్న, జీపు శ్రీనివాస్ రెడ్డి, కొండ అంజమ్మ సురిగిజ్యోతి, వంగూరి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : కర్ణాటక ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మండలకేంద్రంలో బాణా సంచులు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం సాగర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకృష్ణా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్ర శేకర్ ,మండల యూత్ అధ్యక్షుడు అనుముల అంజి, హచ్చు నాయక్ ,తారా సింగ్ ,పాండు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోని అన్ని వర్గాలకు సంక్షేమం

మిర్యాలగూడ : కాంగ్రెస్ హయాంలోని అన్ని వర్గాలకు సంక్షేమం అందుతుందని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల శనివారం సాయంత్రం మిర్యాలగూడలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ భవన్ నుండి రౌండ్ మీదుగా హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ర్యాలీ నిర్వహించారు రాజీవ్ చౌక్ వద్ద భారీ బాణాసంచా కాల్చి సీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు కర్ణాటకలో బిజెపిని ఓడించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
ఆదివారం 14 మే 2023



మట్టపల్లి నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీలక్ష్మీనర్సింహాస్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రంలో శనివారం స్వామి వారికి నిత్య కల్యాణాన్ని దేవాలయ అర్చకులు తూమాటిరామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయచార్యులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు విజయ్ కుమార్, కార్య నిర్వహణా ధికారి సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మండలనాయకుని మృతి

నవతెలంగాణ-మఠంపల్లి

సీపీఐ(ఎం) మఠంపల్లి మండలనాయకులు పొదిలసైదులు శనివారం మృతి చెందారు.ఆయన మృతదేహంపై పలువురు ఎర్రజెండా కప్పి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సీనియర్ నాయకులు ఎస్.జగనోహ్మన్‌రెడ్డి,మండల కమిటీసభ్యులు జ్వాల తిరు పయ్య పి.రాము, కె.వెంక టరెడ్డి, కంటు కోటయ్య, పి.రవి, తదితరులు పాల్గొన్నారు.





సిమెంట్ బెంచీలు ఏర్పాటు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పలువార్డులలో సిమెంట్ బెంచీలు కాళిదాసు వెంకటేశ్వర్లు రెండో వర్ధంతిని స్మరించుకుంటూ వారి కుటుంబసభ్యులు శనివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కుమారుడు కాళిదాసు వెంకటరత్నం మాట్లాడుతూ సిమెంట్ బెంచీలను లింగమంతుల స్వామిగుడి పైన,తహసీల్దార్ కార్యాలయం, అర్బన్ హాస్పిటల్, ఉత్తం పద్మావతినగర్, 20, 28, 34, 35వవార్డులలో ఏర్పాటు చేశామన్నారు.మొదటి వర్ధంతికి 100 సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేశామన్నారు.రెండోవర్ధంతికి 40 సిమెంట్‌బెంచీలను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎలమర్తి శ్రీనివాస్, పులినవీన్, అన్నపురెడ్డి శ్రీనివాస్, తిరుపయ్య, సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.15రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి జేపీఎస్‌లను పట్టించుకోకపోగా, ఉద్యోగంలో చేరకపోతే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం వల్లే అభద్రతాభావంతో మనస్తాపానికి గురై, వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలో భైరిసోని అనే ఉద్యోగిని గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని.. ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఎస్పీ రాష్ట్ర ఈసీసభ్యులు కొండ భీమయ్యగౌడ్ మాట్లాడుతూ సోని మరణంపై ప్రభుత్వం వెంటనే స్పందించి,కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్,కోశాధికారి పాతకోట్ల శ్రీనివాస్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ అంతోటిజ్యోతి, నియోజకవర్గ బీవీఎఫ్ కన్వీనర్ కత్తి నాగబాబు,కో కన్వీనర్ ముదిగొండ నాగయ్య, నియోజకవర్గ నాయకులు నెమ్మాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మిల్లర్లు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటాం

- జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు

నవతెలంగాణ-నాగారం

మిల్లర్లు అలసత్వం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఎస్.మోహన్‌రావు అన్నారు. శనివారం నాగారం మండలకేంద్రంలో ఉన్న వసుధ రైస్‌మిల్లు తనిఖీ చేసి మాట్లాడుతూ మిల్లర్ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీలను వెంటనే దిగిమతి చేసుకోవాలన్నారు.సకాలంలో ప్రభుత్వానికి బియ్యం అందజేయాలని సూచించారు. ఇలాంటి అలసత్వం వహించిన మిల్లర్లపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ రాంపతి ,సివిల్ సప్లై డీటీ విజయ శేఖర్, మిల్లర్లు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలం విజయ రాఘవపురం గ్రామానికి చెందిన బుడిగెజంగాల సంఘం మండల అధ్యక్షులు పస్తాం వెంకన్న, తదితర 20 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కష్టపడే వారికి ప్రతి స్థాయిలో గుర్తింపు ఉంటుందన్నారు.బీఆర్‌ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు.కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ కులాలకు సముచితస్థానం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్‌కుమార్ , మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, సర్పంచ్ యశోద రమేష్, ఉపసర్పంచ్ లింగారావు, గ్రామశాఖ అధ్యక్షులు కోటయ్య, బీఆర్‌ఎస్ నాయకులు హనుమంతు, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

కర్నాటకలో కాంగ్రెస్ గెలుపు..బీజేపీకి చెంప పెట్టు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కర్నాటక రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి మతోన్మాద తిరోగమన విధానాలకు చెంపపెట్టులాంటిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవనంలో జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 9 ఏండ్లకాలంలో మతోన్మాద విధానాలను అనుసరిస్తూ దేశంలో ఉన్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలపై దాడులు, హత్యలు,లైంగికదాడులకు పాల్పడుతూ దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యలో చిచ్చు పెట్టిందన్నారు.ప్రజల సంపదను 90శాతంగా ఉన్న దేశ ప్రజలందరికీ అందించాల్సి ఉండగా కేవలం 10 శాతంగా ఉన్న శతకోటీశ్వరులకు అప్పనంగా అక్రమంగా కట్టబెడుతుందని విమర్శించారు.ప్రభుత్వరంగసంస్థలన్నంటిని కారుచౌకగా అమ్మి వేస్తూ అంబానీ, ఆదానీలకు కట్టబెడుతుందన్నారు. దేశ ప్రజలపై పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ వంటి చార్జీలు పెంచి మోయలేని భారం మోపిందని విమర్శించారు.ప్రజలు ఎన్నుకున్న 8 రాష్ట్ర ప్రభుత్వాలను డబ్బుతో కొనుగోలు చేసి ఆ రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరతపరిచి బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్న చరిత్ర బీజేపీదేనన్నారు.రైతు వ్యతిరేక నల్లచట్టాలు తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయరంగాన్ని దారాదత్తం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూసిందని,దానికి వ్యతిరేకంగా దేశ రైతాంగం చారిత్రాత్రికంగా నిర్వహించిన పోరాటానికి కేంద్రప్రభుత్వం తలొగ్గక తప్ప లేదన్నారు.ఎన్ఆర్‌సీ, సీఏఏ వంటి చట్టాలు తీసుకొచ్చి ముస్లిం ,మైనార్టీలలో చిచ్చు పెట్టిందన్నారు. కర్నాటకలో కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి గెలిసేందుకు బీజేపీ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని కానీ ఆ రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.భవిష్యత్‌లో కూడా జరిగే అన్ని ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ఓటమి లక్ష్యంగా సీపీఐ(ఎం) పనిచేస్తుందన్నారు.15 రోజులుగా రాష్ట్రంలో ఉన్న 9000 మందికి పైగా జూనియర్ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని బెదిరింపులకు గురిచేయాడాన్ని పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వెంటనే కేసీఆర్ కలగజేసుకొని జూనియర్ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం అనేక సమస్యలపై వివిధ రూపాలలో ఆందోళన పోరాటాలు, నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేదల ఆధీనంలో ఉన్న భూములకు వెంటనే పట్టాలివ్వాలని కోరారు.మే19న జరిగే సుందరయ్య వర్ధంతిని వాడవాడల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్‌రావు,మట్టిపల్లి సైదులు, నగరపు పాండు, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



యూనియన్ నాయకుల నుంచి రక్షణ కల్పించండి

- ఉద్యోగాలు చేసుకోలేం...మాకు ఆత్మహత్యలే శరణ్యం
- మమ్మల్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారు
- విలేకర్ల ముందు ఆవేదన వ్యక్తం చేసిన వైద్య ఉద్యోగులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తాము పనిచేస్తున్న ప్రతిచోటా ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ అధికారుల మన్ననలు పొందుతున్న మమ్మల్ని యూనియన్ నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ ఉద్యోగాలు చేసే పరిస్థితి లేకుండా చేస్తున్నారని వైద్య ఉద్యోగులు చావా జ్యోతి, సల్వాది శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం మోతే పీహెచ్‌సీ డీఈఓ చావాజ్యోతి మాట్లాడుతూ తాను బీబీగూడెం నుంచి రాజీవ్‌నగర్ పీహెచ్‌సీకి అక్కడి నుంచి నూతనకల్ డీఈవోగా అధికారుల మన్ననలతో బాగా పనిచేస్తూ మూడు నెలల్లో 40 డెలివరీలు చేయించానన్నారు.తనను అక్కడి నుంచి మోతే పీహెచ్‌సీకి బదిలీ చేయగా అక్కడ కూడా బాగానే పనిచేస్తుండగా బుర్కచర్లకు పంపించారని దీంతో ఏడాదికో మారు తాను బదిలీ అవుతున్నట్లు మంత్రి జగదీశ్‌రెడ్డికి విన్నవించగా ఆయన బుర్కచర్ల బదిలీని ఆపు చేయించారని తెలిపారు.దీంతో ప్రస్తుతం మోతె పీహెచ్‌సీలో డీఈవోగా పనిచేస్తున్న తాను కడుపునొప్పితో బాధపడుతూ ఈ నెల 12న వైద్యాధికారి అనుమతితో ఖమ్మం ఆస్పత్రికి వెళ్లానన్నారు.ఇదిలా ఉండగా యూనియన్ నాయకులు తాను విధులకు హాజరు కావడం లేదంటూ పత్రికల్లో వార్తలు రాయించడం తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందన్నారు.ఉత్తమ ఏఎన్ఎంగా రెండుమార్లు అవార్డులు అందుకున్న తనకు యూనియన్ నాయకుల నుంచి రక్షణ కల్పించాల్సిందిగా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే మోతే సిహెచ్‌ఓ గా పనిచేస్తున్న సల్వాది శ్రీనివాస్ మాట్లాడుతూ తాను నూతనకల్ పీహెచ్ సీ గెజిటెడ్ ఆఫీసర్‌గా మంత్రులు, కలెక్టర్ ఆదేశాలతో అద్భుతంగా పనిచేసే డెలివరీలు పెంచినట్లు తెలిపారు.అలాంటి తనపై యూనియన్ నాయకులు ఉద్దేశపూర్వకంగా యూనియన్ లెటర్‌ప్యాడ్‌పై తాను మహిళా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో డీడబ్ల్యూఓను విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.డీడబ్ల్యు ఎలాంటి విచారణకు రాకుండా కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారని ప్రస్తుతం తాను మోతెలో పనిచేస్తుండగా మరలావిచారణ విషయాన్ని బయటకు తెచ్చారని ఆరోపించారు.మోతెలో మరో ఆరోగ్య కార్యకర్త పదిమంది ఏఎన్ఎంల ఫోర్జరీ సంతకాలతో ఫిర్యాదు చేయగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విచారణ చేయగా ఏఎన్ఎంలు తమను ఎలాంటి ఇబ్బందులకు పెట్టలేదని దొంగ సంతాకాలతో ఫిర్యాదు చేశారని విచారణలో తేల్చి చెప్పారన్నారు.ఈ నెల 12న మెడికల్ ఆస్పత్రి డాక్టర్ అనుమతితో తన భార్య జ్యోతి కి కడుపునొప్పి రావడంతో ఖమ్మం ఆసుపత్రికి వెళ్ళామని తెలిపారు. యూనియన్ నాయకుల మాటలు నమ్మి తమను ఇబ్బందుల పాలు చేయడం తగదన్నారు.ఈ విషయాలపై కలెక్టర్, ఎస్పీ, మానవ హక్కుల కమిషన్, డీఎంహెచ్‌ఓ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలకుఫిర్యాదు చేశానన్నారు..యూనియన్ నాయకుల నుంచి మాకు రక్షణ కల్పించాలని కోరారు.



నష్టపరిహారం లేనట్లేనా..?

- వరిని కోయకుండా వదిలేసిన రైతులు

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని యడవెల్లి, తాళ్లసింగారం, చిల్లకుంట్లతో పాటు మండలపరిధిలోని అనేక గ్రామాలలో నిరంతరాయంగా పది రోజులపాటు కురిసిన అకాల వర్షానికి వరి నారు మొలిసిన పరిస్థితి ఎడవల్లిలో కనపడుతుంది. వర్షంతో పంట నూరుపిడి యంత్రాలు పొలాల్లోకి పోవడానికి వీలుకాక వరి పూర్తిగా ఎదురుగాలులకు అడ్డం పడి సగానికి పైన వడ్లు రాలిపోవడంతో ప్రస్తుతం నారుమడిలో వరి నారు మొలిచిన రీతిలో కనిపిస్తుంది. రైతులు అట్టి పొలాన్ని కోయకుండా వదిలేశారు.ఈ విషయాన్ని కొంతమంది రైతులు వ్యవసాయ అధికారులకు పలుమార్లు తెలియ పరిచినప్పటికీ మన మండలంలో భారీగా వర్షాలు కురవలేదని,నష్టపరిహారం కింద మండలాన్ని ప్రకటించలేదని రైతులకు సమాధానం చెప్పారే కానీ ఏ ఒక్క గ్రామంలో కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి విచారించి నివేదికను ఉన్నత అధికారులకు పంపిన దాఖలాలు కనబడడం లేదు.అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన రైతులను బాధ్యతగా ఆదుకునే అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం అందించే నష్టపరిహారాన్ని పొందలేక పోతున్నారు.రాష్ట్రంలో అనేక జిల్లాలు మండలాలలో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తున్నప్పటికీ ఈ మండల రైతులకు నష్టపరిహారం విచారణ చేపట్టకపోవడం శోచనీయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





పంట నష్టపరిహారం చెల్లించాలి

రైతు- జడిగల మల్లయ్య

మండల వ్యవసాయ అధికారులు,మండల ప్రజాప్రతినిధులు స్పందించి జిల్లా ఉన్నతాధి కారులకు దృష్టికి తెచ్చి నిరంతరంగా 10 రోజులు కురిసిన వర్షానికి పంట కోయకుండా , పొలంలో వడ్లు రాలిపోయిన వారి పొలాలను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలి.నష్టపోయిన పంట పొలాలను విచారణ చేపట్టి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి.



కర్నాటక ఫలితాలు దేశ రాజకీయాలలో రానున్న మార్పుకు నాంది

నవతెలంగాణ-సూర్యాపేట

కర్నాటక ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలలో రానున్న మార్పుకు నాంది అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.ఈ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక తన నివాసం వద్ద స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ, అమిత్ షా తమ స్థాయికి దిగజారి గల్లీగల్లీతిరిగి అబద్ధపు ప్రచారాలు చేసినప్పటికీ, విజ్ఞులైన కర్ణాటక ప్రజలు బీజేపీని తిరస్కరించారని పేర్కొన్నారు.మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూసిన బీజేపీకి కర్ణాటక ఓటర్ల తీర్పు చెంపపెట్టు అని ఎద్దేవా చేశారు.రాహుల్, ఖర్గే, ప్రియాంక రేవంత్‌రెడ్డి ల నాయకత్వంలో రానున్న తెలంగాణ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అపూర్వ విజయం సాధించడం ఖాయమని జోస్యంచెప్పారు.2024లో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో సైతం కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షఫీ ఉల్లా, నాయకులు సైదిరెడ్డి, గట్టు శ్రీను,జానకి రాములు,దేవేందర్, స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాజీసర్పంచ్ ఏడో వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-అనంతగిరి

గ్రామ మాజీ సర్పంచ్ గద్దె రామారావు ఏడో వర్ధంతి సందర్భంగా ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వాయిలసింగారం గ్రామానికి దశ దిశ నిర్దేశించిన వ్యక్తి గద్దె రామారావు అని కొనియాడారు. గ్రామాభివృద్ధికి ఎంతో సేవ చేశారని, గ్రామానికి మొట్టమొదట కరెంటు తీసుక రావడానికి కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గద్దె రఘు, రమ, రోహిత, పోపురి కరుణ, కొల్లు వెంకటేశ్వరరావు, రాజశ్రీ, గ్రామ సర్పంచి బుర్ర రజిత ,గుండ్లపల్లి వెంకన్న, కొల్లు సుబ్బారావు, గద్దె వెంకటేశ్వరరావు, గద్దె అప్పారావు, గద్దె రామకృష్ణ ,గద్దె శివరావు, గద్దె సందీప్, నలమాద లింగయ్య దేవులపల్లి సత్యనారాయణ, గద్దె రామారావు, నందిగామ శ్రీనివాస్, దాములూరు చిన్న సతీష్,చుండూరు సత్యనారాయణ, శెట్టి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



కర్నాటక మాదే... తెలంగాణ మాదే... కేంద్రంలోనూ మేమే..

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,కర్నాటక మాదే..తెలంగాణమాదే..ఏకంద్రంలోనే మేమే ఉంటామని, తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. శనివారం దేశమంతా ఎంతో ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ (136 స్థానాలతో) ఘన విజయం సాధించడంతో మండల,పట్టణ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు.ఈ మేరకు కర్ణాటక మాదే....తెలంగాణ మాదే..కేంద్రంలోనూ మేమే అంటూ..... నినాదాలతోహోరెత్తించారు.తెలంగాణలో బీఆర్‌ఎస్, బీజేపీలు లోపాయికారిగా ఒక్కటేనని, ఆ రెండు పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించి,కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

నాగారం :యాదవులకు బాసటగా నిలిచే తుమ్మచెట్లను తన స్వలాభం కోసం అమ్మిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్యయాదవ్ డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పసనూరు గ్రామంలో ఊరగుంట లో ఉన్న తుమ్మచెట్లను సర్పంచ్ వేల్పుల సాలయ్య గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా అమ్మడం ఏంటని ప్రశ్నించారు.ఫారెస్ట్ అధికారులు స్పందించి సర్పంచ్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు 470/463 సాధించిన పట్టణానికి చెందిన ధూళిపాల శ్రీనివాస్ వాణి ల కుమారుడు ధూళిపాల లోకేష్‌ను సీపీఐ రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు.దేశానికి యువతే బలమని, విద్య ద్వారానే దేశాభివృద్ధి త్వరితగతిన సాధించొచ్చన్నారు.



కొత్తకుంట చెరువును భూ బకాసురుల నుండి కాపాడాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తకుంట చెరువును భూ బకాసురుల(ఎమ్మెల్యే అనుచరుని) నుండి కాపాడాలని ఎస్ఎస్‌యూఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ అధికారులని కోరారు.శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు.కొత్తకుంట చెరువుకు సర్వే నెంబర్ 491లో 24.24 ఎకరాల భూమిలో దాదాపు రెండెకరాల భూమి కబ్జా రెవెన్యూ శాఖ,ఇరిగేషన్ శాఖ వారి కనుసన్నల్లోనే జరగడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జా కోరల్లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.



బాల్య వివాహాలు చేయడం చట్ట ప్రకారం నేరం


నవతెలంగాణ-కోదాడరూరల్

బాల్య వివాహాలు చేయడం ప్రోత్సహించడం చట్ట ప్రకారం నేరమని టౌన్ సీఐ ఆంజనేయులు, ఐసీడీఎస్ పీడీ సూర్యకళ అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురంకాలనీలో బాల్య వివాహం జరుగుతుందని పోలీసులకు సమాచారం రావడంతో సంబంధిత ఐసీడీఎస్‌కేంద్రం వారి సహకారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బాల్యవివాహాన్ని ఆపి అనంతరం అమ్మాయి అబ్బాయ్ తల్లిదండ్రులతో కౌన్సెలింగ్ ఇచ్చామని తెలిపారు.అంతేకాకుండా అమ్మాయికి 18 ఏండ్లు అబ్బాయికి 21 సంవత్స రాలు రావాలని తెలిపారు. ఇలాంటి బాల్య వివాహాలు ఎవరు జరిపించవద్దని ఒకవేళ ఎక్కడైనా ఇలాంటి బాల్య వివాహాలు జరిపితే తమకు సమాచారం ఇవ్వా లని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు.

ఐఎఫ్‌టీయూ ఖండన

నవతెలంగాణ- ఆలేరు రూరల్

గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం15 రోజుల నుంచి శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమిస్తున్న కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం విధులకు చేరకపోతే ఉద్యోగాలను తొలగిస్తామని జీవో జారీ చేయడాన్ని భారత కార్మిక సంఘాల సమైక్య తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు పేర్కొన్నారు. శనివారం కొలనుపాకలో మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టిన అన్ని కండిషన్లకు కార్యదర్శులు ఒప్పుకున్నప్పటికీ నాలుగు సంవత్సరాలు దాటిన రెగ్యులర్ చేయకపోవడం దారుణమైన విషయమన్నారు. గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే కార్యదర్శుల పట్ల ఇటువంటి వైఖరి చేపట్టడం ప్రభుత్వానికి తగదని పేర్కొన్నారు.


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

రెగ్యులర్ చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు మానవహారం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో మానవహారం నిర్వహించి, అమరవీరుల స్తూపం వద్ద పంచాయత్ కార్యదర్శులు నివాళులర్పించారు. సందర్భంగా పాల్గొన్న కార్యదర్శులు మాట్లాడుతూ వెంటనే పంచాయతీ కార్యదర్శి విధులలోకి తీసుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ జిల్లా అధ్యక్షులు ఆర్య రాజు, ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్, వెంకటేష్, శ్రీనివాస్, శివ , స్వరూప,అలి వేలు మమత, స్వామి, మహేందర్, రామకృష్ణ కృష్ణయ్య సంతోష్, అనిల్ కుమార్, చంద్రయ్య, మధు పాల్గొన్నారు.

కలిసికట్టుగా కార్యకర్తలు పని చేయాలి

- ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టిన ఘనత కేసీఆర్ ది
- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- పేద ప్రజల పెన్నిధి కేసీఆర్

నవతెలంగాణ -ఆలేరురూరల్



పార్టీకి పట్టుకొమ్మలుగా కార్యకర్తలు ఉండి కలిసికట్టుగా పని చేసినట్టయితే అధికారంలోకి వస్తుందని ఆలేరు శాసనసభ్యురాలు , ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొల్లూరు కేసీఆర్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,ఇన్‌చార్జి మామిడాల అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని నడిపించిన నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీసంక్షేమ ఫలితాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందన్నారు. తెలంగాణ వచ్చినాక రాకముందు అభివృద్ధిని ఏ విధంగా జరిగిందో చూడాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం మూడింతలు పెరిగిందని గృహలక్ష్మి పథకం కూడా అమలు చేస్తామని ఇల్లు లేని నిరుపేదలకు అర్హులకు అందజేస్తామని తెలంగాణ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతంగానికి సాగునీరు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్న వ్యక్తి కేసీఆర్ అన్నారు. బీజేపీ కేంద్రంలో ఉన్నదని చెప్పుకుంటూ ఇప్పుడు వెలువడిన ఫలితాలలో 60 సీట్లకే పరిమితమైందన్నారు. ఆలేరు మండలంలో పూర్వపు ఎండాకాలంలో పంట సాగు 3706 ఎకరాల వరి పంట సాగు చేశారు ప్రస్తుతం 10679 ఎకరాల వరి పంట సాగు చేశారు అంటే మూడింతలు పంట సాగు పెరిగిందని పేర్కొన్నారు. గతంలో ఈ మండలంలో పశువులకు గడ్డి దానా లేక నాన్న ఇబ్బందులు రైతులు పడ్డారన్నారు దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని సూచించారు యువతకు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ప్రభుత్వానికే ఉందన్నారు. ప్రజల దగ్గరికి ఓట్లు అడిగే ధైర్యం బీజేపీకి లేదన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలే నాని కేంద్రం చేతులెత్తేసిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తామని పార్టీ చెప్పిందన్నారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యను తీర్చిన ఘనత కేసీఆర్ కి దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పంటలు పొలాలు పచ్చగా ఉన్నవి అంటే కేవలం రైతులు చేసుకున్న పుణ్యమన్నారు. కేంద్రం రాష్ట్రాన్ని చెడగొట్టాలని ధాన్యం కొనకపోయినా ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిరమైన వెంకటేష్, సెక్రటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,మాజీ ఎంపీపీ అనసూయ, సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీనివాస్ ,మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, యువజన విభాగం మండల అధ్యక్షులు కృష్ణ, గ్రామ సర్పంచులు జయమ్మ ,పద్మ ,నవ్య, లావణ్య, లక్ష్మి, శ్రీశైలం ఉప సర్పంచ్లు రామన్న ,మహేందర్, సత్యనారాయణ, మహేందర్ అధికార ప్రతినిధి ఆంజనేయులు ,ఎంపీటీసీ అనురాధ, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట పాపిరెడ్డి ,మహేందర్ ,మధు, శ్రీనివాస్, మహేందర్ నాయకులు కిష్టయ్య, నర్సింలు ,రవి ,సురేష్ ,రామకృష్ణ, శోభన్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాలువను సత్వరమే పూర్తి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ- అడ్డగూడూరు



బునాదిగాని కాలువను సత్వరమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని కోరారు. ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని శనివారం కంచనపల్లి,డి రేపాక, అజంపేట, ఎల్దేవి, మానాయకుంట, లక్ష్మీదేవికల్వ, బొడ్డుగూడెం, చౌల్ల రామారం, జానకపురంలో ముగించుకొని చివరకు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యలు పరిష్కారం దిశగా అధికారులకు దృష్టికి తీసుకెళ్తామన్నారు .మండలంలోని అన్ని గ్రామాలకు సాగు త్రాగునీరు అందించుటకు శాశ్వత పరిష్కారం బునాదిగాని కాలువ ద్వారా నీరు అందించాలన్నారు. మండలంలోని ఇసుక అక్రమ రవాణా ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్నినికి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని విమర్శ చేసినారు ..మైనింగ్ డిపార్మెంట్ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై, కోట్ల రూపాయల దండుకుంటున్నారని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చెడు చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరులైన వారందరికీ రేషన్ కార్డులు, 57 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికీ పింఛన్, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పల ముత్యాలు, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చెడపల్లి రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి మాకు వెంకటేష్,బెల్లి నాగయ్య, కుక్ నూరి సుధాకర్ రెడ్డి, బెల్లి శ్రీకాంత్, రేఖల హేమలత, సోలిపురం నాగిరెడ్డి, చీమల వెంకట రాములు, వెల్లంల రవి,డప్పు నరేష్, చెడు చుక్క ముత్తయ్య, బొబ్బిలి మహేష్, చేడ సురేష్, సుంకనబోయిన విజయ్, చేడే ప్రమీల, చెడ ఉపేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

కన్యక రైస్ మిల్లు వేయింగ్ మిషన్ సీజ్

- తూకాలు విషయాలు తేడాలు జరిగితే కఠిన చర్యలు
- లీగల్ మెట్రాలజీ అధికారులు సంజయ్ కృష్ణ

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి



మండలంలోని రామలింగంపల్లి శివారులో గల కన్యకా పరమేశ్వరి రైస్ మిల్ లో ధాన్యం తూకంలోతేడాలు వస్తున్నాయని శుక్ర వారంరాత్రి రైతులు ఆందోళన శనివారం కూడా కొనసాగింది. కాగా వీరికి అఖిలపక్ష నాయకులు మద్దతుతో ధర్నాని కొనసాగించారు. ఈ విషయం తెలుసుకొని జిల్లా తూనికలు ,కొలతల అధికారి సంజయ్ కృష్ణ రైస్ మిల్లు సందర్శించారు. ఈ సందర్భంగా వేయింగ్ మిషన్ పరిశీలించారు. వేయింగ్ మిషన్ పై బాట్లతో కొలత వేయగా తేడాలు ఏమి లేకపోవడంతో మళ్లీ ధాన్యం వేసిన లారీ లోడని వేయింగ్ మిషన్ పై తీసుకురాగా 49 వేల కిలోలు కేవలం 70 కిలోల తేడా మాత్రమే వచ్చింది. అది కూడా మధ్యలో పెట్టినప్పుడు ఒక మాదిరిగా మూలలో పెట్టినప్పుడు ఒక మాదిరిగా కొలతల్లో తేడా మిషన్ చూపుతుందని గమనించిన వేయింగ్ మిషన్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు ధాన్యం తూకం వేయించినప్పుడు ఎక్కడ చూసినా ఒకే విధంగా రావాలని కానీ మధ్యలో పెట్టినప్పుడు ఒక మాదిరిగా కొనలకు పెట్టినప్పుడు ఒక మాదిరిగా తూకం తేడా చూపుతోందని తెలిపారు. మరోసారి వచ్చి యంత్రాన్ని సాంకేతిక పరంగా పరీక్షలు ఇస్తామని న తెలిపారు.రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపము అని రైతుల ఆందోళన ఉధృతం చేయగా ఇది తెలుసుకున్న చౌటుప్పల్ రూరల్ సీఐ మహేష్, పోచంపల్లి ఎస్సై విక్రం రెడ్డి బందోబస్తు మధ్య రైతులు, అధికారులతో చర్చలు నిర్వహించారు. మిల్లులో తూకంలో తేడా తరుగు కింద రెండు మూడు కిలోల తేడాలు జరుగుతున్నాయని ,వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా జిల్లా అధికారులకు సోమవారం రైస్ మిల్లును పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు నోముల మాధవరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, భీమ గాని నరసింహ, చింతల శ్రీశైలం, ఉప సర్పంచ్ మండల నరసింహ, ఉడతల సాయిరాం, గరేసా జంగయ్య, రరమావత్ రాజు, పెద్దిరెడ్డి యాదగిరి, వారాల రామచంద్రారెడ్డి, పానగంటి లింగస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-చౌటుప్పల్

కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించినందుకు శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల, మున్సిపాలిటీ కమిటీల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు 65వ నెంబర్ జాతీయ రహదారిపై బాణసంచా కాల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు దోర్నాల శ్రీనివాస్, పన్నాల రాజిరెడ్డి, ఎర్ర విక్రమ్‌గౌడ్, నాగరాజుగౌడ్, మారగోని శేఖర్, తగరం నాగరాజు, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీను, కేతరాజు అచ్చయ్య, ఎస్‌కె.యూసుఫ్, కల్లెం దయాకర్‌రెడ్డి, ఊదరి మహేశ్, దొనకొండ కృష్ణ, కందగట్ల చరణ్, బండమీది వెంకటేశ్ పాల్గొన్నారు.



బీబీనగర్:కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మండలంలోని ఆ పార్టీ నాయకులు సంబరాలను శనివారం మండల కేంద్రంలో పోచంపల్లి చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాణాసంచాలు కాల్చి కార్యకర్తలకు స్వీట్స్ తినిపించి ఉత్సాహం నింపారు. ఎఈ కార్యక్రమంలో నాయకులు పంజల రామాంజనేయులు గౌడ్, చెరుకు అచ్చయ్యగౌడ్, గోలి నరేందర్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, సందిగారి బసవయ్య, పంజల పెంటయ్యగౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, బద్దం వాసుదేవ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి, బెండ ప్రవీణ్, సోమశివకుమార్, గోపి నాయక్, రాముల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గుండాల:కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి మతోన్మాద తిరోగమన విధానాలకు చెంపపెట్టు లాంటిదని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 9ఏండ్ల కాలంలో మతోన్మాద విధానాలను అనుసరిస్తూ దేశంలో ఉన్న హిందూ,ముస్లిం,క్రిస్టియన్ ఇతర మతస్థులపై లైంగికదాడులు, దాడులు, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యలో చిచ్చు పెట్టిందని పేర్కొన్నారు. ప్రజల సంపదను 90శాతంగా ఉన్న దేశ ప్రజలందరికీ అందించాల్సి ఉండగా కేవలం 10 శాతంగా ఉన్న శతకోటీశ్వరులకు అప్పనంగా అక్రమంగా కట్టబెడుతుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కారు చౌకగా అమ్మి వేస్తూ అంబానీ,ఆదానీలకు కట్టబెడుతుందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి గెలిసేందుకు బీజేపీ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని కానీ ఆ రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని భవిష్యత్తులో కూడా జరిగే అన్ని ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ఓటమి లక్ష్యంగా సీపీఐ (ఎం) పనిచేస్తుందని పేర్కొన్నారు.

అడ్డగూడూర్ : కర్ణాటకలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా అడ్డగూడూరు



మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు ఒకరికొకరు తినిపిస్తూ ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నిమ్మన గోటి జోజి , వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ , టౌన్ అధ్యక్షులు పూల పెల్లి సోమిరెడ్డి , లక్ష్మీదేవి కాలువ గ్రామ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, వల్లంబట్ల రవీంద్రావు, నర్సిరెడ్డి, గూడెపు పాండు, కడారి రమేష్, మారిశెట్టి మల్లేష్ , గజ్జి మల్లేష్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ :కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి , ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. ఒకరికొకరు అలాయి,బలాయి తీసుకున్నారు. బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు, యాదగిరిగుట్ట ఎంపీపీ గంధమల అశోక్, చీర శ్రీశైలం , నాయకులు బాలరాజు, రమేష్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ :కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయంపై యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధినేత



రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర వల్ల విజయం సాధించింది అన్నారు. బీజేపీ అవినీతి వ్యతిరేకంగా ప్రజలకు పెద్ద ఎత్తున ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలోపీసీసీ కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, మండల అధ్యక్షులు కోట స్వామి, నాయకులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,పాశం శివానంద్, మజహార్ , పడిగెల ప్రదీప్, ఎడ్ల శ్రీనివాస్, పాక వెంకటేశ్ యాదవ్, సలావుద్దీన్, అవేష్ చిస్తి, ఎడమ పవన్, పిట్టల బాలరాజు , కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మోత్కూర్:కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బైకులతో పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలోనూ కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, ఫైళ్ల సోమిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, బుంగపట్ల యాకయ్య, ముద్దం జయశ్రీ, రాచకొండ బాలరాజు, బందెల రవి, బుర్ర యాదయ్య, మహ్మద్ అలీ, జంగ నాగయ్య, ఉప్పలయ్య, మెంట సురేష్, అన్నెపు నర్సింహ, మెంట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసేందుకు కుట్ర



నవతెలంగాణ- ఆలేరురూరల్

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని చూస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు అన్నారు.శనివారం ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో ఉపాధి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈఏడాది బడ్జెట్లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. గతేడాది సవరించిన అంచనా కేటాయింపులో ఏకంగా 30శాతం కోత పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకూలి రూ. 600 ఇవ్వాలని , రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు జాలపు లక్ష్మి కూరాకుల మల్లికార్జున్ బండ సిద్దులు భూపల్లీ జాన్ చామలమ్మ రాములమ్మ బండ సబిత ఇక్కిరి మాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిపై తలసాని వ్యాఖ్యలను ఖండించిన బీర్ల ఐలయ్య

నవ తెలంగాణ -ఆలేరుటౌన్



రేవంత్ రెడ్డి పై రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేర్సు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.యాదవ, కురుమ సంఘాల నేతలు గాంధీ భవన్ ముట్టడికి పిలుపు నివ్వడం పై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పైన తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.గొల్ల, కురుమలకు గొర్ల నగదు, బదిలీ ఇప్పియలేని మంత్రి , గొల్ల కురుమ అని చెప్పుకోవటం సిగ్గుచేటని పేర్కొన్నారు.యాదవ గొల్ల కురుములం కలసి గాంధీభవన్ కాదు, ని ప్రగతిభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఘనంగా గణపతి హోమం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ పాటిమీది భక్తాంజనేయస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం గణపతి హోమం, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామికి అలంకరణ, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్, దేవస్థానకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సందగల్ల నాగరాజుగౌడ్, ఉడుగు రమేశ్‌గౌడ్, బొబ్బిళ్ల రాజేందర్, చెరుకు లింగస్వామి, బాలగోని గణేశ్, మంచికంటి భాస్కర్, సోమవారపు సత్తయ్య, ఉడుగు ఇస్తారి, తొర్పునూరి నర్సింహాగౌడ్, వర్కాల రాము, చెరుకు రాజు, సుర్వి సూర్య, బొంగు రమేశ్ పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్



లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాస్‌చారి-శ్రీలత దంపతుల 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాథాశ్రమంలోని అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు దాచేపల్లి ప్రకాశ్, కాసుల వెంకటేశం, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేశ్‌గౌడ్, ఉప్పు అంజనేయులు, సిలివేరు మంగయ్య, కొసనం రాంరెడ్డి, ఎమ్‌డి.అత్తార్‌పాషా, కామిశెట్టి భాస్కర్, చంద్రశేఖర్, పోలోజు రాజుచారి, శ్రీనివాస్‌చారి, తిరందాసు జగన్నాథం, గట్టు శంకర్ పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం



ఆలేరురూరల్ :మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన వార్డు సభ్యులు నూతనంగా ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన వెంకట శ్రీనుని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోడేటి నరేందర్, గుర్రాల బాలరాజు, జంగా పరశురాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

10వేల ఆర్థిక సహాయం అందజేత

ఆలేరురూరల్ : ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో పంచాయతీ సిబ్బంది నోముల బాలయ్య ఇటీవల చనిపోగా గ్రామపంచాయతీ తరఫున వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం శనివారం గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం అందజేశారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండి సత్యనారాయణ, రాజు, శంకరయ్య, ఆంజనేయులు, అంజయ్య, పంచాయతీ కార్యదర్శి ఇందిరా ,తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీలో చేరిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో చిలుకూరు గ్రామ వాసి గతంలో కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పనిచేసిన కొండా ఉపేందర్‌గౌడ్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ కొండా భీమయ్యగౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరిఉపేందర్, నెమ్మాది సురేశ్ , పాతకోట్ల శ్రీనివాస్, ముదిగొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి ఎమ్మెల్యేగా కిశోర్‌కుమార్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. శనివారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో నిర్వహించిన మండల స్థాయి బూత్ ఇన్‌చార్జీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాలలో తీసుకోవాల్సిన అంశాలపై సుదీర్ఘంగా వివరించారు.నూతన ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామస్థాయిలో సోషల్ వారియర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మట్టపల్లి



శ్రీశైలంయాదవ్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, కటకంవెంకటేశ్వర్లు,దొంగరి శ్రీనివాస్,పులుసు యాదగిరిగౌడ్,ముత్యాల వెంకటేశ్వర్లు,గోపగాని రమేష్‌గౌడ్,గోపగాని వెంకన్నగౌడ్,గోపగాని శ్రీనివాస్‌గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు గుగులోత్ ఈరోజీ, గుగులోత్ వెంకన్న,చందా వెంకన్న,ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయకుమార్‌రెడ్డి, మండలనాయకులు తునికిసాయిలు, గుండగాని దుర్గయ్య,గునిగంటి యాదగిరి, ఎల్లబోయిన బిక్షం,బత్తుల జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటను విజయవంతం చేయాలి

నాగారం : ఫణిగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ భూముల వేలంపాటను రైతులందరూ విజయవంతం చేయాలని ఆ ఆలయ చైర్మెన్ ఆవుల సతీష్,ఈవో శ్రీనివాస్‌రెడ్డి కోరారు.శనివారం మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 16న ఫణిగిరి ఆలయ 118 ఎకరాల భూముల వేలంపాట నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.వేలంపాటను గ్రామస్తులు, రైతులు విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆలయ డైరెక్టర్లు మామిడి మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కర్నాటకలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించడంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు సంబరాలు అంబరాన్ని అంటాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గాజుల మల్కాపురం గ్రామంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు డిసెంబర్ లో జరగనున్న తెలంగాణలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి నరేష్, కృష్ణారెడ్డి, సైదులు, శ్రీను, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎన్ ఉత్తమ్ పద్మావతి దీమా వ్యక్తం చేశారు. శనివారం కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడాన్ని హర్షిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రజలంతా తమపార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.అనంతరం స్థానిక ఇందిరాసెంటర్‌లో ప్రధాని రహదారిపై బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్,టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్య, చక్కెరవీరారెడ్డి, వల్లపుదాసు కృష్ణ,ఎస్‌కె.సైదా, కారింగుల వెంకటేశ్వర్లు, కుక్కడపు మహేష్, ముశం సత్యనారాయణ, సులువా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఇందిరాసెంటర్‌లో కాంగ్రెస్‌పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారీ సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు ఎరగాని నాగన్న సాముల శివారెడ్డి, చక్కర వీరారెడ్డి,బాచిమంచిగిరిబాబు, కుక్కడపు మహేష్,శివరాంయాదవ్, జక్కుల పోతుల జ్ఞానయ్య ,మల్లయ్య, కోతిసంపత్‌రెడ్డి, ఎస్‌కె.సైదా, వల్లపుదాసు కృష్ణ,ఎస్‌కె.జైలు, కారింగుల వెంకటేశ్వర్లు, కస్తాల ముత్తయ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోసంబురాలు జరుపుకున్నారు.బైక్‌ర్యాలీ నిర్వహించారు.అనంతరం పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్,రణపంగ నాగయ్య ,బైరెడ్డి జితేందర్‌రెడ్డి, జంగిలి వెంకటేశ్వర్లు, గజ్జల కోటేశ్వరరావు, పాల్వాయి కృష్ణమూర్తి, ఇనుపాల పిచ్చిరెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, పాండునాయక్, రామకృష్ణ,సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..



నేరేడుచర్లలో..



మద్దిరాలలో...



తిరుమలగిరిలో...

మద్దిరాల:2024 లో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ విజయం సాధించడంతో మండలకేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్నయాదవ్, జిల్లా నాయకులు సురేష్, యువజన కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు మామునూరి ఉపేందర్‌గౌడ్, హమీద్, వివిధ గ్రామాల అధ్యక్షులు వినోద్‌రావు,నలమాస ఉపేందర్, కాసనబోయిన లింగయ్య, మల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండలఅధ్యక్షులు ముస్కు శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చివ్వెంల: మండలకేంద్రంలోని వట్టి ఖమ్మంపహాడ్ క్రాస్‌రోడ్డు వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్కపల్లి వెంకన్న, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు లాలూనాయక్, వీరబోయిన సైదులుయాదవ్,గోగుల శ్రీను, ధరావత్ పాండునాయక్, వీరబోయిన మహేష్, శ్రీను, నాగు, కోటేష్,సోమాని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి:పట్టణంలోని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలుజరుపుకున్నారు.బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మైనార్టీ సెల్ చైర్మన్ ఆఫీజ్, ఎంపిటిసి జుమ్మిలాల్, నాయకులు డానియల్ పాల్గొన్నారు.

జన్ను సార్ రెండో వర్ధంతి బహిరంగ సభకు తరలిరండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను సారు స్మారక స్థూపావిష్కరణ, గ్రంథాలయ ప్రారంభోత్సవం, రెండో వర్ధంతిసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కలంచర్ల చంద్రయ్యకోరారు.శనివారం మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్‌లో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కలంచర్ల ఎల్లయ్య, పోతురాజు ప్రతాప్, కలంచర్ల శ్రీను, కలంచర్ల లింగయ్య వెంకన్న, కలంచర్ల పాపక్క, చింతపల్లి మల్లయ్య అల్లి రాజమ్మ ,కలంచర్ల సోనమ్మ,కలంచర్ల గంగమ్మ, దేవులపల్లిభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.





బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని గొలనుకొండ గ్రామంలో ఇటీవల మరణించిన బోడ అబ్బయ్య కుటుంబ సభ్యులను టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య శనివారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కృష్ణమూర్తి ,ఎంపీటీసీ బాకీ లక్ష్మీ రామలయ్య, బీసీ సెల్ మండల చైర్మన్ బందారపు మధు ,కాంగ్రెస్ నాయకులు లగాని కుమార్, భీమ గాని శ్రీనివాస్ ,బలవంతుల అశోక్, రవి ,నాగేందర్, బిక్షపతి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా శనివారం వేద పండితులు సంతోష్ శర్మ, మణిశర్మ, ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం, ధాన్యాధివాసం, పుష్పాదివాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 9.16 గంటలకు యంత్ర, శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి, మహా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోష్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మమ్మయాదయ్య, సతీష్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, కొల్లు శంకర్, దేవర శ్రీశైలం పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన వరిమడ్ల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ కేదారి గౌడ్ శనివారం 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, తిరుమలేష్ ,బలరాం ,మధు ,నాని, ఉపేందర్, కనకయ్య ,అవినాష్, హరి కిషన్, కర్ణాకర్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ వైపు మొగ్గు చూపుతున్న స్థానికులు, పర్యాటకులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఈత ఒంటికి మంచి వ్యాయామాన్నిస్తుంది. శరీరాన్ని చల్లబరుస్తుంది. ఈతాడుతూ స్నానం చేయవచ్చు. ఆటలు ఆడవచ్చు.. ఈత ఆరోగ్యానికి చాలా మంచిది. శనివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయవిహార్ స్విమ్మింగ్ పూల్‌లో గిరాకీ పెరిగింది. పర్యాటకుల తాకిడి పెరిగడం, భానుడి భగ, భగలతో ఎండ తీవ్రతకు తాళలేక స్థానికుల సైతం స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ చేస్తూ సెదదీరుతున్నారు. దీనితో పర్యాటకులు, స్థానికులతో స్విమ్మింగ్ పూల్ కిటకిటలాడింది.

పదోతరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఎస్ఎస్సి ఉత్తీర్ణత ఫలితాలు వెలువైన నేపథ్యంలో ఉత్తీర్ణత శాతంలో ఆలేరు మండల విద్యా శాఖ పరిధిలోని ఆలేరు, మోటకొండూరు మండల లో బాలికలదే పై చేయగా నిలిచింది. ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలురది పైచేగా నిలిచింది . మండలం లోనే 9.8 జె.ప్రదీప్ , గ్రేడ్ సాధించారు. ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ బాల బాలికల ఉన్నత పాఠశాల లో బాయ్ 60, గర్ల్స్ 41, మొత్తం 101 కాగా, ఉత్తీర్ణులైన వారిలో బాయ్స్ 50 ,గర్ల్స్ 39, మొత్తం ఉత్తీర్ణులైన విద్యార్థులు 89,మంది ఉత్తీర్ణులయ్యారు. మార్కుల లో బాయ్స్ 83.33 గర్ల్స్ 95.12 పర్సంటేజ్ సాధించారు. మొత్తం పాస్ పర్సంటేజ్ 88, 12 సాధించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో 11 మంది విద్యార్థినులు కాగా కేవలం నలుగురు మాత్రం ఉత్తీర్ణులయ్యారు. పాస్ పర్సంటేజ్ 36శాతం వచ్చింది. సోషల్ వెల్ఫేర్ , ఆర్‌పిఆర్‌వి బాలికల గురుకుల పాఠశాలలో 76 మంది బాలికలు కాగా 72 మంది ఉత్తీర్ణులయ్యారు. పాస్ పర్సంటేజ్ 94.74 శాతం వచ్చింది. సిహెచ్ స్పందన , కే,దరని , ఈ శ్రావణి లకు 10జీపీఏ వచ్చింది. మైనార్టీ బాలికల ఉన్నత పాఠశాలలో 48 మంది బాలికలు కాగా , 46 మంది ఉత్తీర్ణులయ్యారు. 95.83శాతం పాస్ పర్సంటేజ్ వచ్చింది. పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో బాలురు 17, బాలికలు 14, మొత్తం 31 మంది విద్యార్థులు, 15 బాలురు , బాలికలు 14 శాతం, మొత్తం 29 మంది విద్యార్థులు, పాస్ పర్సంటేజ్ బాలురు 88. 24, బాలికలు 100శాతం, మొత్తం 93.55శాతం శాతం ఉత్తీర్ణత వచ్చింది. 9.8 నందిత, 9.5 ఆర్ సాయి తేజ, జే దినేష్ గ్రేడ్ సాధించారు. జె ఎన్ జె హై స్కూల్ బాలురు 26 ,బాలికలు 24,మొత్తం మీ 50 మంది విద్యార్థులు, ఇందులో బాలురు 25 , బాలికలు 24 మంది మొత్తం 49 మంది ఉత్తీర్ణులయ్యారు. పాస్ పర్సంటేజ్ బాలురది 96.15, బాలికలు 100శాతం మొత్తం పాస్ పర్సంటేజ్ 98శాతం వచ్చింది. ఇందులో 9.7 ఎల్. సంజన గ్రేట్ సాధించారు. ఏకశిలా హై స్కూల్ లో బాలురు 46, బాలికల 36, మొత్తం 82 మంది విద్యార్థులు, బాలురు 45 మంది, బాలికల 36 మంది, కగా మొత్తం 81 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 97.83, బాలికలు 100శాతం, మొత్తం 98.78 శాతం పర్సంటేజ్ వచ్చింది. ఇందులో 10జీపీఏ ఈ విద్యాసాగర్, ఆర్ నందిని, 10జీపీఏ సాధించారు. 9.8 జి శ్రీకర్, ఎన్. వర్ధన్, జి.లక్ష్మీ నిహారిక, ఎన్ శ్రావణి, శంసుంగ్ మెహర్ , సాధించారు. 9.7 ఎండి అబ్దుల్ రాబ్, బి.ఐశ్వర్య,గ్రేడ్ వచ్చింది. 9.5 యేలుగల సాహిత్ రాజ్, ఏ కీర్తన్, శ్రీవాణి గ్రేడ్ సాధించారు. ఎవరే స్టైల్ స్కూల్ బాలురు 15 మంది, బాలికల అయిదుగురు, మొత్తం 20 మంది కాగా , 14 మంది బాలురు, ఐదుగురు బాలికలు, మొత్తం 19 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 93, 33, బాలికలు 100శాతంమొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. 9.5 శార్య గ్రేట్ సాధించింది. ప్రగతి హై స్కూల్లో బాలురు ఏడుగురు బాలికలు ఆరుగురు మొత్తం 13 మంది విద్యార్థులు, ఏడుగురు బాలురు , బాలికల అయిదుగురు , మొత్తం 12 మంది ఉత్తీర్ణులయ్యారు.బాలురు 100శాతం, బాలికల 83. 33శాతం, 92.31 పర్సంటేజ్ వచ్చింది.9.5 ఎస్ యశ్వంత్ గ్రేడ్ సాధించారు. లివింగ్ ట్రీ డిస్కవర్ హైస్కూల్ ఆలేరు లో, బాలురు ముగ్గురు బాలికల ఐదుగురు మొత్తం ఎన్ని మంది విద్యార్థులు, బాలురు ముగ్గురు, బాలికల ఐదుగురు మొత్తం 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వాయిస్ 100శాతం గర్ల్స్ 100శాతం ఉత్తీర్ణత సాధించారు.9.7 సంధ్య గ్రేడ్ సాధించింది. మండలంలోని గోలనుకొండ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలురు ఏడు బాలికల 5 మొత్తం 12 మంది విద్యార్థులు, ఇందులో బాలురు ఐదు, గర్ల్స్ అయిదుగురు మొత్తం పదిమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాయ్స్ 71.43, బాలికలు 100%, మొత్తం 83.33 పాస్ పర్సంటేజ్ వచ్చింది. జిల్లా ప్రజా పరిషత్ కొలనుపాక ఉన్నత పాఠశాలలో 20 మంది బాయ్స్ 20 మంది గర్ల్స్ కాగా, 16 మంది బాయ్స్, 19 మంది గర్ల్స్ మొత్తం 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 80శాతం బాయ్స్ 90 శాతం గర్ల్స్ , మొత్తం 87.50శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా ప్రజా పరిషత్ కొల్లూరు ఉన్నత పాఠశాలలో బాయ్స్ 7, గర్ల్స్ 12, మొత్తం 19 మంది విద్యార్థులు కాగ, ఆరుగురు బాలురు ,11 మంది బాలికలు మొత్తం 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 85.71 ,బాలికలు 91.67, కాగా మొత్తం 89.47 పర్సంటేజ్ శాతం శాతం తో నిలిచారు. కే. శ్రావణ్ కుమార్ 9.5 గ్రేట్ సాధించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల శారాజిపేటలో 11 మంది బాలురు, 14 మంది బాలికలు, మొత్తం 25 మంది కాగా, బాలురు 9 మంది, బాలికలు పదిమంది ఉత్తీర్ణులయ్యారు, మొత్తం 19 మంది విద్యార్థులు, ఇందులో బాలురు 81, 82, బాలికలు 71.42 ఉత్తీర్ణత శాతం 76 వచ్చింది. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసపురం బాలురు ముగ్గురు, మొత్తం ఏడుగురు ఇందులో బాలురు ఇద్దరు బాలికలు ఒకరు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం ముగ్గురు విద్యార్థులు, పర్సంటేజ్ లో బాలురు66.67 , బాలికలు 25 శాతం, మొత్తం 42.86శాతం పర్సంటేజ్ వచ్చింది. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరు బాలురు 6, బాలికలు 10 మొత్తం 16 మంది విద్యార్థులు కాగా బాలురు ఆరుగురు పాసయ్యారు, బాలికలు పదిమంది పాసయ్యారు.100శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. సిఎస్ఐ గుండ్లగూడం హైస్కూల్లో బాలురు ఒకటి, ఫెయిల్ ఆలేరు పట్టణ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలో 229 మంది బాలురు, 331 బాలికలు, మొత్తం 560 మంది విద్యార్థులు, బాలురు 203, బాలికల 306 కాగా మొత్తం 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పర్సంటేజ్ లో బాలురు 88.65, బాలికలు 92.45, మొత్తం 90.89 శాతం పర్సంటేజ్ వచ్చింది.

మోటకొండూరు మండలంలో అమనబోలు, చాడ,ఇక్కుర్తి, ముత్రేడిగూడెం, ఎం జె బి , విశ్వశాంతి హై స్కూల్ మోటకొండూరు, హై స్కూల్ లలో 87 మంది బాలురు, బాలికల 152, మొత్తం 239 మంది విద్యార్థులు, కాగా, 86 మంది బాలురు, 140 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 234 మంది విద్యార్థులు. పాస్ పర్సంటేజ్ మండలంలో 98.85 బాలురు, బాలికలు 97.37శాతం పర్సంటేజ్ , మొత్తం 97.97 సాధించారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాల ఎన్నిక

నకిరేకల్:లయన్స్ క్లబ్, సెంటినీయల్ లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ నూతన కార్యవర్గాలను శనివారం ప్రముఖ వైద్యులు యానాల మోహన్‌రెడ్డి నివాసంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్ క్లబ్ అధ్యక్షునిగా వంటపాక సోమేష్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నం శ్రీనివాస్, కోశాధికారి ప్రేమానాథ్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ మెయిన్ క్లబ్ అధ్యక్షునిగా ఉప్పల వెంకటరమణ, ఉపాధ్యక్షులు గా నెమరు కొమ్ముల సూర్య చందర్రావు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారి ఓరాకాంతం నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ నవ్య అధ్యక్షురాలు కందాల శోభారెడ్డి, ఉపాధ్యక్షులు బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, కార్యదర్శి నెంబర్ గుమ్ముల రమాదేవి, కోశాధికారి ఎల్లపురెడ్డి రమణమ్మ ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో డాక్టర్ మోహన్‌రెడ్డి యానాల, జోన్ చైర్‌పర్సన్ అశోక్ రావిరాల, జీఏటీ కోఆర్డినేటరర్ చార్టెడ్ ప్రెసిడెంట్ రంజి కాంత్‌రెడ్డి యానాల, జోన్ చైర్ పర్సన్ ఎర్ర శంభు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా రక్త దానం గొప్పది

నవతెలంగాణ-దేవరకొండ



అన్ని దానాలలో కెల్లా రక్త దానం ఎంతో గొప్పదని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్త దానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, సురేష్‌గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటీ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాములు నాయక్, పొన్నబోయిన సైదులు, బొడ్డుపల్లి కృష్ణ, ఎర్ర రాజు, ఎర్ర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టుకు ఖండన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టర్

నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరినందుకు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ కుమార్ తెలిపారు. ఏబీవీపీ కార్యాలయంలో శనివారం నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పోలీస్ అరాచక పాలన ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్ద దింపేవరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. మహిళ అని కూడా చూడకుండా అకారణంగా కొట్టిన ఏసీపీ సీఐ, కానిస్టేబుల్ ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయేందర్, వంశీ, శివరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.